నేడు పాఠశాలలకు, జూనియర్ కళాశాలలకు సెలవు

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర - విశాఖకలెక్టరేట్ : భారీ వర్షాలు, వరదలు నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా సెప్టెంబర్ 2వ తేదీన అన్ని పాఠశాలలు, జూనియర్ కళా శాలలకు రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ఈ మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు యాజమాన్య పాఠశాలలు, జూనియర్ కళా శాలలకు సోమ వారం సెలవు ప్రకటి స్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆది వారం ఓ ప్రకట నలో తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరూ పాఠశాల, జూనియర్ కలశాల స్థాయి విద్యా సంస్థలను నిర్వహించడానికి వీలు లేదని ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ మేరకు సంబంధిత జిల్లా అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు.

ఘనంగా ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనం

దేశ వ్యాప్తంగా 300కు పైగా ప్రతినిధులు హాజరు

విశాలాంధ్ర - గాజువాక : ఏఐటీయూసీ జాతీయ సమితి సమావేశాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం గాజువాక స్టీల్ సిటీ గురజాడ కళాక్షేత్రం ఇందుకు వేదికయ్యింది. మంగళవారంతో ఈ సమ్మేళనాలు ముగుస్తాయి. అదేరోజు సాయంత్రం సరస్వతి పార్క్ నుండి ర్మిక ప్రదర్శన, అనంతరం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద బహిరంగ సభ కొనసాగుతుందని ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమరజిత్ కౌర్ తొలి రోజు ప్రారంభ సమావేశంలో చెప్పారు. ఈ సమావేశాలలో ఏ. ఐ. టి. యూ. సి. జాతీయ సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కామ్రేడ్ రమేంద్ర కుమార్, కామ్రేడ్ అమర్జీత్ కౌర్‌తో పాటు జాతీయ సమితి ఆఫీస్ బేరర్స్ ఇంకా సభ్యులు పాల్గొన్నారు. ఈ మూడు రోజుల సమావేశాలలో దేశ వ్యాప్తంగా కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలు వారి హక్కుల కోసం ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణ లాంటి పలు తీర్మానాలను ప్రవేశపెట్టి వాటిపై చర్చ జరిగిన అనంతరం ఆమోదిస్తారని ఏ.ఐ.టి.యూ.సి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు, అధ్యక్షులు అర్.రవీంద్ర నాథ్, జాతీయ ఉపాధ్యక్షులు డి.ఆదినారాయణ, కె.ఎస్.ఎన్. రావు, జాతీయ సమితి సభ్యులు జె. రామకృష్ణ తెలిపారు.

రెపరెప లాడిన అరుణ పతాక : ఏ.ఐ.టియూసి జాతీయ సమితి సమావేశాలు సందర్భంగా స్టీల్కా సిటీ కూడళ్ళు ఎరుపు వర్ణం తో శోభించాయి. ఏ.ఐ.టి.యూ.సి జెండాలు,తోరణాలతో అందంగా కనువిందు చేసాయి. సభ ప్రారంభనికి ముందు కళాక్షేత్రం అంగడిలో ఏఐటీయూసీ పతాకాన్ని జాతీయ సమితి అధ్యక్షులు రమేంద్ర కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మరుపిల్ల పైడిరాజు, ఎస్.మోహన్ బాబు ఆ పార్టీ నాయకులు జీఎస్‌జె.అచ్యుతరావు, కసిరెడ్డి సత్యనారాయణ, మన్మధరావు, జెడి.నాయుడు, కె.సత్యఆంజనేయ, రెహమాన్ పాల్గొనగా గాజువాక నియోజకవర్గం ఏఐటియుసి నాయకులు కె ఎస్ ఎన్ రావు, డాక్టర్ బూసి వెంకటరావు, జి.బోసుబాబు, కె.రాజబాబు, జి.ఆనంద్, నరసింహా రావు, పోతన్న, పెద్దిరాజు, అచ్యుతరావు, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

బొడ్డపాలెంలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - ఆనందపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ఆనందపురం మండలం, వెల్లంకి గ్రామపంచాయతీ బోడ్డపాలెం గ్రామంలో, కృష్ణ, శివాజీ మండల ఉపాధ్యక్షులు బాలు, సర్దార్ రెడ్డి, ఆధ్వర్యంలో ఆదివారం సుమారు 40 మంది రక్తదానం చేశారు. ముఖ్యఅతిథిగా భీమిలీ జనసేన ఇంచార్జ్ సందీప్ హాజరై వారు మాట్లాడుతూ రక్తదానం చేసిన దాతలకు ధన్యవాదాలు తెలిపి అనంతరం, ఇంచార్జ్ చేతుల మీదగా మేమేంటో సర్టిఫికెట్లు అందజేశారు ఈ కార్యక్రమంలో సాఖరి శీను బాబు, మండల పార్టీ ప్రెసిడెంట్ తమ్మిన అప్పలరాజు, వైస్ ప్రెసిడెంట్ బాలు, డాక్టర్ పిన్నింటి సన్యాసిరావు, దివాకర్, మాస్టర్ రాజు, టి రమణ, గబ్బర్ సింగ్, వినోద్ ,రమేష్, ఎస్ రాంబాబు, రాజేష్, సాయి, కళ్యాణ్, గంగరాజు, శేఖర్, కేశవ, యశోద సీతారాం నాయకులు పాల్గొన్నారు.

మత ఛాందసత్వం మంచిది కాదు : అమర్జిత్ కౌర్

విశాలాంధ్ర - గాజువాక : మత చాందసత్వం మంచిది కాదని ఏఐటీయూసీ జాతీయ సమితి ప్రధాన కార్యదర్శి అమర్జిత్ కౌర్ అన్నారు. ఆదివారం ఏఐటీయూసీ జాతీయ సమితి సమావేశాలు ప్రారంభ సమావేశంలో ఆమె మాట్లాడారు. మోదిని గద్దించటానికి శ్రేణులు బలంగా కృషి చేయవలసినటువంటి అవసరం ఉన్నదని స్పష్టం చేశారు. భవిష్యత్తు బాగుండాలి అంటే కేంద్రంలో బిజెపి పాలన పోవాలి అని చెప్పారు. ఇటు కార్మికులనే కాకుండా అన్ని రంగాలపైన మోదీ ప్రభుత్వం దుష్ట పాలన కొనసాగిస్తుందని ఆక్షేపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా పాలన కొనసాగుతోందని విమర్శించారు. ఇది ఇలానే కొనసాగితే భవిష్యత్తుకు భరోసా ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో కార్మిక శక్తి కార్ యోన్మకలై కథం తొక్కలని కౌర్ హితవు పలికారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని నూటికి నూరు శాతం అమ్మాలనే సంకల్పంతో కేంద్రం అడుగులు వేస్తుందని దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. కేంద్రం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఏఐటీయూసీ దేశవ్యాప్తంగా ఉద్యమిస్తుందని తెలిపారు. తొలుత ఏ.ఐటియూసి జాతీయ అధ్యక్షులు రమేంద్ర కుమార్ ఏ.ఐ.టి.యూ.సి పతాకాన్ని ఆవిష్కరించి సమితి సమావేశాలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన కార్మికులకు కౌన్సిల్ సభ్యుల సభ రెండు నిముషాలు మౌనం పాటించింది. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియూ.సి జాతీయ సమితి నేతలు, జాతీయ ఉపాధ్యక్షులు డి.ఆదినారాయణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్. రవీంద్ర నాథ్, జి.ఓబులేసు, ఉక్కు ఏ.ఐ.టి.యూ.సి అధ్యక్షులు కె.ఎస్ఎన్‌రావు, జె.రామకృష్ణ, ఎస్.మోహన్‌బాబు, కె.రాజబాబు, ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి జి.ఎస్.జె అచ్యుతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, కసిరెడ్డి సత్యనారాయణ, రాష్ట్ర ఏ.ఐటియూసి నాయకులు బి.వి.కొండల రావు ఇంకా 28 రాష్ట్రాలకు చెందిన ఏఐటియుసి ప్రతినిధులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ బర్త్ డే సందర్భంగా మొక్కలు నాటిన ఎన్డీఏ శ్రేణులు

విశాలాంధ్ర - పెందుర్తి : జనసేన పార్టీ అధ్యక్షుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మ దినోత్సవాలను పురస్కరించుకొని ఎన్డీఏ శ్రేణులు ఊరువాడా మొక్కలు నాటి సందడి చేశారు. జనసేన రూరల్ జిల్లా అధ్యక్షుడు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు జీవీఎంసీ 97వ కార్పొరేటర్ సేనాపతి వసంత శంకర్రావు బిజెపి నియోజకవర్గం కన్వీనర్ గొర్లె రాము నాయుడు, టిడిపి సీనియర్ నాయకుడు రెడ్డి నారాయణరావు, జనసేన నాయకులు గొర్లె అప్పారావు సేనాపతి సోమశేఖర్ తదితరులు శ్రమశక్తి నగర్ లో మొక్కలు నాటారు. క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర పేరుతో వేపగుంట శివాలయం వీధిలో జన సైనికులు పరిసరాలను పరిశుభ్రం చేసి మొక్కలు నాటారు. చింతల అగ్రహారం గ్రామంలో శ్రీ గంధం మొక్కలు నాటారు. జీవీఎంసీ 88 వార్డు జనసేన అధ్యక్షుడు జనార్ధన శ్రీకాంత్ ఆధ్వర్యాన నరవ గ్రామంలో శ్రీగంధం మొక్కలు నాటి పరిసరాలను పరిశుభ్రం చేశారు. అలాగే సబ్బవరం మండలం లోపల గ్రామాల్లో ఎమ్మెల్యే వంచకర్ల ఆధ్వర్యంలో పరిసరాలను పరిశుభ్రం చేసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్ర అభివృద్ధి ఆంధ్ర నినాదంతో ఎన్డీఏ ప్రభుత్వం పాలన చేస్తుందని పేర్కొన్నారు.

సీపీఐ నేతకు పరామర్శ

విశాలాంధ్ర - పెదగంట్యాడ : పెద గంట్యాడ సీపీఐ శాఖా సహాయ కార్యదర్శి పెద పూడి దుర్గారావు సతీమణి సుబ్బలక్ష్మీ ఆకస్మిక మృతి పట్ల సీపీఐ నాయకులు యెల్లేటి శ్రీనివాస్ రావు, జి.ఆనంద్ సంతాపాన్ని ప్రకటించి దుర్గారావు కుటుంబానికి సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ స్వర్గీయ సుబ్బ లక్ష్మీ ప్రజా పోరాటాలలో చురుకుగా పాల్గొన్నారని కొనియాడారు. ఆమె మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.

సగానికి పైగా కార్మికులే

ఏఐటీయూసీ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి జీఎస్ జె.అచ్యుతరావు

విశాలాంధ్ర - విశాఖ : విశాఖ జనాభాలో సగానికి పైగా కార్మికులేనని ఏఐటియుసి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి జీఎస్ జె.అచ్యుతరావు తెలిపారు. ఏఐటియుసి జనరల్ కౌన్సిల్ సమావేశాల్లో ఆయన స్వాగతోపన్యాసం చేశారు. రాష్ట్రంలో విశాఖ చిన్న జిల్లాల్లో ఒకటి కాగా, జనాభా ఎక్కువ ఉన్న జిల్లాల్లో ఒకటి అని, 25 లక్షల జనాభా ఉండగా సగానికి పైగా కార్మికులేనని తెలిపారు. మద్రాస్ ప్రెసిడెన్సీలో విశాఖపట్నంలో 1935లో తొలి కార్మిక సంఘం.. చిట్టి వలస లేబర్ యూనియన్ ఏర్పడిందని తెలిపారు. 1936లో విశాఖపట్నం డాక్ అండ్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ ఏర్పడిందని తెలిపారు. దీన్ని చంద్ర రాజేశ్వరరావు, వై విజయ్ కుమార్ ఏర్పాటు చేశారని, వై విజయ్ కుమార్ అప్పుడు జైల్లో ఉన్నారని తెలిపారు. మత్స్యకార గ్రామంగా ఉన్న విశాఖపట్నం. అనంతర కాలంలో పారిశ్రామిక నగరంగా, పర్యాటక నగరంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. విశాఖలో ఎన్నో కార్మిక ఉద్యమాలు జరిగాయని, ఎన్నో పోరాటాలు విజయం సాధించాయని చెప్పారు. విశాఖలో పోర్ట్ ట్రస్ట్, షిప్ యార్డ్, ఆసియాలోనే పెద్దదైన తూర్పు నౌకాదళం, బిహెచ్ఇఎల్ హెచ్‌పిసిఎల్, కోరమండల్ ఫెర్టిలైజర్స్, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, ఆంధ్ర పెట్రో కెమికల్స్, హిందూజా పవర్ ప్లాంట్, నాలుగు ఇండస్ట్రియల్ పార్కులు, ఐటి హబ్, ఎస్ఇజెడ్ ఉన్నాయని తెలిపారు. ఇవి దేశ ఆర్థిక అభివృద్ధికి దోహదపడ్డాయని చెప్పారు. చరిత్రలో నిలిచిపోయే కార్మిక ఉద్యమాలు జరిగాయని అన్నారు. వీటి ద్వారా మెరుగైన వేతనాలు, పని పరిస్థితులు, సామాజిక భద్రత సాగించుకోగలిగామని తెలిపారు. విశాఖలో ఏఐటిసి జనరల్ కౌన్సిల్ సమావేశాలకు ఆతిథ్యం ఇవ్వడం పట్ల కార్మిక వర్గం గర్విస్తోందని అన్నారు.

ప్రజా సేవ కోసమే 'సేవా' పార్టీ : సామాజిక వేత్త వేంకటేశ్వరరావు

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ప్రజలకి మరింత సేవలు చేయాలనే ఉద్దేశంతో "సేవా " రాజకీయ పార్టీ స్తాపించాను అని వ్యవసాపక అధ్యక్షుడు, సామాజిక వేత్త డి.వేంకటేశ్వరరావు వెల్లడించారు. ప్రెస్ క్లబ్ లో ఆదివారం నిర్వ హించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తాను గత 40 ఏళ్లుగా నగరంలో నిరుద్యోగులకు పలు సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాను అన్నారు. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని చెప్పారు. త్వరలోనే ఎన్నికల సంఘం లో పార్టీ పేరు రిజిస్ట్రేషన్ చేస్తాను అన్నారు. తాము వచ్చే అన్ని ఎన్నికల్లో పోటీ చేస్తాం అన్నారు. ఎవరైనా తమ పార్టీలో సభ్యులుగా చేరవచ్చని ఆహ్వానించారు. ఎన్నికల సమయంలో మేని ఫెస్టో విడుదల చేస్తాం అన్నారు. తమ పార్టీ వచ్చే స్థానిక, మున్సిపల్, జీవీఎంసీ ఎన్నికల్లో పోటీ చేస్తాం అన్నారు. తాను ఒక కంపనీ లో అకౌంట్స్ కన్సల్టెంట్ గా పని చేస్తున్నాను అన్నారు. తాను నగరంలోని దొండపర్తిలో నివాసం వుంటున్నానని తెలిపారు. తన పార్టీ లో సభ్యత్వం కోసం 76808-54994 నంబర్‌కి సంప్రదించాలి అని ఆయన కోరారు.

వెంకటాపురం గ్రామంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - పద్మనాభం : పద్మనాభం మండలం వెంకటాపురం గ్రామ పంచాయతీలో ఎంతో ఘనంగా కృష్ణా ష్టమి వేడుకలను నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎంపీపీ రాంబాబు హాజరైనారు. స్థానిక నాయకులు సర్పంచ్ కె.రమణ, ఎంపీటీసీ ఎస్.సురప్పడు, ఎక్స్ ఎంపీటీసీ ఏ.గంగరాజు, ఎన్ వెంకట్రావు, మద్ది నాయకులు బి.సత్య నారాయణ, బంగారు బాబు మరియు వెంకటాపురం గ్రామ ప్రజలు సమక్షంలో ఎంతో భక్తి శ్రద్ధలతో ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీకృష్ణుడి విగ్రహానికి ఎంతో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు విశేష పూజలు నిర్వహించి అనంతరం శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఎంతో సందడిగా కోలాహలంగా సంప్రదాయంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో గ్రామంలోని యువత ఎంతో కోలాహలంగా పాల్గొని కృష్ణ వేడుకలను నిర్వహించారు.

కొండపై వివిధ ప్రాంతాలను తనిఖీ చేసిన ఈఓ

విశాలాంధ్ర - సింహాచలం : గడచిన మూడు రోజులుగా కురిసిన వర్షాలకు ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి స్వామి అలయ పరిశర ప్రాంతాలను ఈఓ ఎస్ శ్రీనివాసమూర్తి పరిశీలించారు. క్యూలైన్లు, ఆలయం లోపల, వెలుపల, ప్రసాదాల విక్రయ కేంద్రాలు, నిత్యాన్నదాన భవనం, శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామి వారి దేవస్థానం భక్తులు క్యూ లైన్ లో వర్షాలు ఎండలకు తగ్గట్టుగా ఆలయ స్థానాచార్యులు వైష్ణవ స్వాము లతో చర్చించి షెడ్లు ఏర్పాటు చేయ వలసిందిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజును ఆదేశించారు వర్షాలు కారణంగా భక్తులు ఇబ్బందులు పడకుండా ఎక్కడకక్కడ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు .భక్తులు స్వీకరించే ఉచిత ప్రసాదాల నాణ్యత ను తనిఖీ చేశారు. నాణ్యత బాగుందంటూ భక్తులు చెప్పడంతో ఇఓ శ్రీనివాస మూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉచిత ప్రసాదం వద్ద గల సేవా వాలంటీర్లకు పలు సూచనలు చేశారు భక్తుల సౌకర్యార్థం దక్షిణ రాజగోపురం వద్ద డొనేషన్ కౌంటర్ ఆర్జిత సేవలో పాల్గొన్న భక్తులకు ప్రసాదాల వితరణ, పుస్తక విక్రయకేంద్రం, స్వామి వారి నివేదనకు అవసరమగు నిత్యవసర వస్తువుల స్టోర్ ఏర్పాటు అంశాలపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజుకు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు . వన మహోత్సవంలో భాగంగా నేడు కూడా స్వామివారి కృష్ణాపురం గోశాలలో మొక్కలు నాటడం జరిగింది. స్వామివారి నిత్యాన్నప్రసాదనికి హైదారాబాద్ కు చెందిన విశ్వేశ్వరరావు తమ కుటుంబ సభ్యులతో లక్ష రూపయల విరాళాన్ని స్లుపరింటెంట్ కనకరాజు, గుమాస్తా సూర్యనారాయణ లకు అందజేశారు.

విశాఖ జిల్లా అప్సా అధ్యక్షుడిగా రామకృష్ణ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ పాఠశాలల సంఘం (అప్సా) నగరం లోని మురళీనగర్ ప్రాంతంలో గల వివేకానంద స్కూల్ డైరెక్టర్ అయిన కడగల రామకృష్ణ ని విశాఖ జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగిందని అసోసియేషన్ నాయకులు ఒక ప్రకటనలు తెలిపారు. ఇంతకుముందు అధ్యక్షుడు గా ఉన్న జె. సోమశేఖర్ ఇటీవల మరణించిన కారణంగా అయన స్థానం లో జిల్లా అప్సా సంఘ సభ్యులు రామకృష్ణ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోగా నగరంలోని పాత ఐటీఐ ప్రాంతం లోగల హ్యాపీ హెరామ్స్ ఫంక్షన్ హాల్లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమం లో అప్సా సంఘం రాష్ట్ర మాజీ చైర్మన్ వి సుందరాం, గౌ అధ్యక్షుడు యమ్ జనార్దన్, అధ్యక్షుడు వి.సుబ్రమణ్యరాజు, ఫైనాన్సియల్ సెక్రటరీ పి భాస్కరరావు, ఉత్తరాంధ్ర అధ్యక్షుడు గణపతిరావు తదితరుల చేతులు మీదుగా ఆయన కు అధ్యక్షుడి గా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వివిధ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యల వారు, జిల్లా కార్యవర్గ సభ్యులు, మహిళా సభ్యులు, కుటుంబ సభ్యులు రామ కృష్ణ గారిని అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, గోవింద్, రమేష్, మురళీ,జగ్గారావు, జగన్, సత్యన్నారాయణ, అజయ్, మూర్తి తదితరులు మరియు వివిధ ప్రైవేట్ పాఠశాలల కరెస్పాండంట్స్ సుమారు వంద మంది వరకు పాల్గొన్నారు.

మట్టి గణపతి బొమ్మలు పూజిద్దాం.. పర్యావరణ హితంగా జీవిద్దాం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : రాబోయే వినాయక చవితికి మట్టి గణపతి బొమ్మ లతో పూజిద్దాం అని బాల వికాస ఫౌండేషన్ వ్యవ స్థాపక కార్యదర్శి నరవ ప్రకాశ రావు పిలుపునిచ్చారు.ఆదివారం ఉదయం ఫిషింగ్ హార్బర్ దగ్గర ఉన్న బాల వికాస ఫౌండేషన్ బ్రిడ్జి స్కూల్లో బాల వికాస ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఓ సహకారం తో మట్టి తో వినాయక బొమ్మల తయారీ ఉచిత శిక్షణ వర్క్ షాప్ ను నిర్వహించ్చారు . ఈ సందర్భంగా నరవ ప్రకాశ రావు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ప్లాస్టిక్ తో ను, రసాయనాలతో, భారీ లోహాల రంగులతో ఉన్న గణపతి బొమ్మలు వాడకం హానికరం మని, వాతావరణాన్ని కలుషితం చేస్తాయని పేర్కొన్నారు. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని మట్టి తో ఉన్న గణపతి బొమ్మలు పూజించాలని హితవు పలికారు. ఈ అవగాహన విద్యుర్థులలో కలిగించాలని, బాలలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి రామేశ్వరి మాట్లాడుతూ పర్యావరణంతో మమేకమై జీవించాలని కోరారు. సమస్త జీవవైవిధ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మానవాళిదె అని అన్నారు. గ్రీన్ క్లైమేట్ వ్యవస్థాపక కార్యదర్శి జే.వి.రత్నం మాట్లాడుతూ జివిఎంసి కమిషనర్ సంపత్ కుమార్ ఆదేశానుసారం నగరంలో మట్టి వినాయక ప్రతిమలను విద్యార్థులు తో తయారు చేస్తున్నామన్నారు. గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఓ ప్రతినిధుల ఆద్వర్యంలో మట్టి తో గణపతి బొమ్మల తయారిలో మెలకవులు నేర్పించ్చారు . బాలబాలికలు అధిక సంఖ్యలో ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఓ కోఆర్డినేటర్ జెనపరెడ్డి రవితేజ, రాజేశ్వరి, సిద్దు, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

సీఐగా మల్లిఖార్జునరావు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - పరవాడ : పరవాడ పోలీస్ స్టేషన్ సీఐగా ఆర్.మల్లిఖార్జునరావు ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల అనంతరం జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడ సీఐగా పనిచేసిన ఎస్.బాలసూర్యారావు అనకాపల్లి జిల్లా స్పెషల్ బ్రాంచ్‌కి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో విశాఖ వీఆర్‌లో ఉన్న మల్లిఖార్జునరావును ఇక్కడ సీఐగా ఉన్నతాధికారులు నియమించారు. బాధ్యతలు స్వీకరించిన సంధర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ పరిధిలోని ప్రజలకు నిత్యం అందు బాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై గట్టి చర్యలు చేపడతామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. స్టేషన్ పరిధిలోని సిబ్బంది సీఐని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి..!

విమ్స్‌లో రోగుల పట్ల అడుగడుగునా నిర్లక్ష్యం

చూసి చూడనట్టు ఉంటున్న ఉన్నతాధికారులు

విశాలాంధ్ర - విశాఖపట్నం : విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సస్ (విమ్స్) నందు అడుగడుగునా కొంతమంది స్టాఫ్ నర్సులు నిర్లక్ష్యం కనిపిస్తుంది. ఇది రోగులు పాలిట యమపాశం లా మారుతుంది. ఏ ఆసుపత్రి లోనూ లేని విధంగా అతి తక్కువ రోగులకు అత్యధికంగా స్టాఫ్ నర్స్ లో ఉన్న విమ్స్ ఆస్పత్రిలో రోగులకు వైద్యం మాత్రం అంతంత మాత్రంగానే అందుతుంది. డాక్టర్లు ఆదేశించినప్పటికీ వైద్య సహాయం అందించడంలో కొంతమంది స్టాఫ్ నర్సులు నిర్లక్ష్యం వహించటం ద్వారా రోగులు ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తుంది. గత వారంలో న్యూరో సర్జరీ విభాగంలో ముగ్గురు రోగులు పట్ల కొంత మంది స్టాఫ్ నర్సులు చూపించిన నిర్లక్ష్యం కారణంగా ఇద్దరు మృతి చెందారు.

చివరి చూపుకి నోచుకోకుండా..

న్యూరో సమస్యతో గత కొన్ని నెలలుగా విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఒక బాలిక పై ఆశలు వదులుకున్న తల్లిదండ్రులు ఆమెకు చివరగా తమ ఊరికి తీసుకుని వెళ్లాలని అనుకున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు అన్నీ చేసుకున్నారు.. అయితే ఆ బాలికను తరలించే విషయంలో తీవ్ర జాప్యం జరగటంతో వాళ్ల ఊరు వెళ్లే లోపే ఆమె మరణించింది.. చికిత్స పొందుతున్న ఐసియు నుంచి కిందకు బాలికను తీసుకొని రావటానికి తీవ్ర జాప్యం జరిగిందని ఆందోళనలో తమ పాపని ప్రాణాలతో ఊరు వరకు తీసుకొని వెళ్లలేకపోయామని ఆ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.. పైగా చికిత్స పొందుతున్న సమయంలో కొంతమంది స్టాఫ్ నర్సులు తమకు సరైన సమాచారం అందించలేదని సరిగ్గా స్పందించలేదని వాపోయారు.

ఉదయం వరకు వైటల్స్ చూడలేదు

చంటమ్మ అనే రోగి కి ప్రతి గంటకి వైటల్స్ చెక్ చేసి వైద్యం అందించాలని న్యూరో సర్జరీ డాక్టర్ రాత్రి విధుల్లో ఉన్న స్టాఫ్ నర్స్ ఆదేశించారు. అయితే గత మంగళవారం రాత్రి విధుల్లో ఉన్న స్టాఫ్ నర్సులు రాత్రి 12 నుంచి ఉదయం వరకు ఆమెకు వైటేల్స్ చూడకుండా నిర్లక్ష్యం వహించారు. దీనితో ఆమెకు బీపీ పెరిగిపోయి. అంతర్గత రక్తస్రావం జరిగి ఆమె ఆరోగ్య పరిస్థితి ఒక్కసారిగా దిగజారి పోయింది. విషయం తెలుసుకున్న వైద్యులు ఐసియు కి చేరుకొని ఆమె ఆరోగ్య పరిస్థితిని కుదిటపరిచారు. ఆమె మరొక తోటి స్టాఫ్ నర్స్ కు బంధువు కావడం విశేషం.

బీపీ పెరిగి కోమాలోకి, ఆపై మృతి

తల కి దెబ్బ తగలడంతో గత బుధవారం రాత్రి విమ్స్ ఆస్పత్రికి వచ్చిన మేరీ రత్నం అనే రోగి పట్ల స్టాఫ్ నర్సుల వ్యవహరించిన తీరు వర్ణనతీతం. రెండు రోజులు పాటు ఆమెను ఆసుపత్రిలో సరిగా ఎవరూ పట్టించుకోలేదని ఆమె బంధువులు చెబుతున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉన్న తామే చూసి నర్సులకు చెప్పినా కూడా శ్రద్ధ తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. రెండు రోజులు పాటు విమ్స్ లో ఉంచుకున్నా కేవలం కొన్ని టెస్టులతోనే సరిపెట్టారని, కనీసం ఒక్కసారి కూడా వైద్యులు నేరుగా పరీక్షించలేదని అంటున్నారు. కేవలం ఫోన్ లోనే వైద్యులు సిబ్బందికి సూచనలు ఇచ్చారని ఆమె బంధువులు ఆవేదన వ్యక్తపరిచారు. అంతర్గత రక్తస్రావం అవుతున్న ఆమెకి బిపి ఎక్కువ అవటంతో వైద్యులు బీపీ టాబ్లెట్ ఇవ్వాలని స్టాఫ్ నర్స్ కి సూచించారని, అయినప్పటికీ బీపీ టాబ్లెట్ ఇవ్వకపోవడంతో గురువారం ఉదయానికి ఆమె ఆరోగ్య పరిస్థితి విషమంగా మారిందని చెప్పారు. అదే రోజు మధ్యాహ్నానికి ఆమె కోమాలోకి వెళ్లిపోవడంతో ఆమెను కేజీహెచ్ కు తరలించారు. కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ ఆమె మృతి చెందిందని విమ్స్‌లో అడుగడుగునా నిర్లక్ష్యం కనిపిస్తుందని జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలని మృతి చెందిన ఆమె బంధువులు కోరుతున్నారు.

ఉన్నతాధికారుల మెతక వైఖరి

విమ్స్‌లో గత కొన్ని రోజులుగా జరుగుతున్న ఈ పరిణామాలు అన్నిటిపై కొంతమంది సిబ్బంది అసహనం వ్యక్తం చేస్తున్నారు. కేవలం కొంతమంది సిబ్బంది వ్యవహారం అందరికీ చెడ్డ పేరు తెస్తుందని ఆవేదన వ్యక్తపరిచారు. ఆధారాలతో సహా విధుల్లో నిర్లక్ష్యం వహించినట్లు తేలినప్పటికీ కొంతమంది పై చర్యలు తీసుకోవడంలో ఉన్నత అధికారులు మెతక వైఖరి వ్యవహరిస్తున్నారని చెప్పారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న స్టాఫ్ నర్స్ లకే ఉన్నత అధికారులు అందలం ఎక్కిస్తున్నారని కష్టపడిన వారిని గుర్తించటం లేదని. పలువురు స్టాఫ్ నర్సులు ఈ సందర్భంగా వాపోయారు.

ఉద్యోగ సేవలు మరువలేనివి...

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ప్రజారోగ్య, పురపాలక సాంకేతిక విభాగంలో సుధీర్ఘ సేవలందించిన సూపరింటెండెంటింగ్ ఇంజినీర్ (ఎస్ఈలు) పట్నాల గణపతి రావు సూపరింటెండెంట్ దన్నిన సత్యనారాయణ లను సిబ్బంది అందరూ కలిసి ఘనంగా సత్కరించారు. గణపతి రావు 37ఏళ్ల పాటు ఏఈ, డీఈఈ, ఈఈగా పని చేసి ఎస్ఈ స్థాయికి ఎదిగారన్నారు. సత్యనారాయణ కూడా 31 ఏళ్లలో టైపిస్ట్, సీనియర్ అసిస్టెంట్‌గా పని చేసి సూపరింటెండెంట్ స్థాయికి వచ్చారన్నారు. అంతే కాకుండా 20 ఏళ్ల పాటు పలువురు ఎమ్మెల్యే, ఎంపీల వద్ద ఆయన పీఏగా కూడా పనిచేశారని గుర్తుచేశారు. కార్యక్ర మానికి అతిథిగా చీఫ్ ఇంజినీర్ వినయ్ కుమార్ హాజరై సన్మాన గ్రహీతలకు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే సమ యంలో ఐదు జిల్లాల మున్సిపల్ ఇంజినీర్లతో పాటు కార్యాలయ సిబ్బంది శాలువాలు, గజమాలతో సత్కరించారు. వారి శేష జీవితం ఆయు రారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్య క్రమంలో ఎస్ఈలు రవి, వేణుగోపాల్, ఈఈలు రాయల్ బాబు, కామేశ్వంరావు, సుగుణాకరరావు, దక్షిణా మూర్తి, డీఈలు రామకృష్ణా రావు, గోపాలకృష్ణ, జగన్ మోహన్, పద్మావతి, డీపీహెచ్ఈవో మహేష్, నర్సింగ్ రావు, రిటైర్డ్ ఉద్యోగులు దుర్గా ప్రసాద్, శ్రీనివాసరావు, శ్రీహరి రావు, మెహెర్ బాబా పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు ఇంటి దగ్గర మొక్కలు నాటండి

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ 98వ వార్డ్ హైస్కూల్ ప్రాంగణంలో జన సైనికులు మొక్కలు నాటారు. కార్యక్రమానికి జనసేన భీమిలీ ఇంచార్జ్ డాక్టర్ పంచకర్ల సందీప్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు భీలిమి నియోజక వర్గం పలు ప్రాంతాల్లో దేశీయ మొక్కలు నాటుతామని సందీప్ అన్నారు. నేటి మొక్కలే భావితరాలకు మంచి ఆరోగ్యం అధించ గలుగుతామని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరల్లో మొక్కలు నాటండి అని మజ్జి సూరిబాబు పిలుపు నిచ్చారు. వార్డ్ అధ్యక్షులు మజ్జి సూరిబాబు ఉపాధ్యక్షులు దాసరి మురళి ద్వారపూడి శీను బంటుమిల్లి ప్రసాదు కిలారి శ్రీను అనిల్ ఎర్రిబాబు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
యూనిట్ 203 & 204, 2వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సెవ్రి (పశ్చిమ), ముంబై 400015. మహారాష్ట్ర.
సిఐఎన్ నం.: L65922MH2005PLC272501

స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం -2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) కింద అతనికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించి **వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్** అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు, **రుణగ్రహీత శ్రీ/శ్రీమతి అపర్ణ ఎంవి (రుణగ్రహీత), శ్రీ/శ్రీమతి కొనగళ్ల వెంకట శంకర సూర్యనారాయణ (సహ-రుణ గ్రహీత), శ్రీ/శ్రీమతి కొనగళ్ల అచ్యుతాంబ (సహ-రుణగ్రహీత)** లకు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా డిమాండ్ నోటీసులో పేర్కొన్నట్లుగా అకౌంట్ నంబరు **HL0000000140950** లో బకాయిగ పడిన మొత్తం **15-మే-24** నాటికి **రూ. 6281381/- (అరవై రెండు లక్షల ఎనభై ఒక్కవేల మూడు వందల ఎనభై ఒక్కవేల రూపాయలు మాత్రమే)** లను దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైనవాటితో చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ **20-మే-2024** న డిమాండ్ నోటీసులు జారీ చేయ డమైనది. రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న చట్ట నిబంధనల్లో నిబంధనలతో చదివే సెక్షన్ 13(4) క్రింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **28, ఆగస్టు 2024** న లాంఛనప్రాయంగా స్వాధీన చేసుకున్నట్లు రుణగ్రహీత, హామీదారు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూ ఇవ్వడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని, ఈ ఆస్తితో ఏవైనా లావాదేవీలు **రూ. 6281381/- (అరవై రెండు లక్షల ఎనభై ఒక్కవేల మూడు వందల ఎనభై ఒక్కవేల రూపాయలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైన వాటి కొరకు **వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (విశాఖపట్నం బ్రాంచ్)** చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత, హామీదారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

స్థిర ఆస్తి వివరాలు

కొత్త డి.నం. 22/1/38, పాత డి.నం.1-1-55, ఎస్.నం.358/1, బ్లాక్ నం.1, వార్డ్‌నం.1, అసెస్‌మెంట్ నం.9, బొంతువారి వీధి, నర్సీపట్నం రెవిన్యూ గ్రామం మరియు మున్సిపాలిటీ, నర్సీపట్నం మండలం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్. 531116. మొత్తం ప్లింత్ ఏరియా 2251 చదరపు అడుగులు, 190.19 చదరపు గజాల కొలత భూమి

తేదీ: 02.09.2024
ప్రదేశము: విశాఖపట్నం

అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

యుద్ధాలు ఆపి ప్రపంచ శాంతిని నెలకొల్పాలి..

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ప్రపంచంలో సుదీర్ఘకాలం పాటు రెండు యుద్ధాలు కొనసాగు తున్నాయని ఈ యుద్ధాలకు ప్రధాన సూత్రధారి అమెరికా సామ్రాజ్యవాదమని యుద్ధాలు ఆపి ప్రపంచ శాంతిని నెలకొల్పాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. హెచ్.నరసింగరావు డిమాండ్ చేసారు.పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని, ప్రపంచ శాంతిని నెలకొల్పాలని,అమెరికా సామ్రాజ్య వాదం నసించాలని కోరుతూ సెప్టెంబరు ఒకటిన యుద్ధాలు వద్దు శాంతి వర్ధిల్లాలి నినాదంతో సంఘీభావ ప్రదర్శనలు చేపట్టాలని వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (డబ్యు.ఎఫ్.టి.యు) ప్రపంచ కార్మికవర్గానికి పిలుపునిచ్చింది. అందులో భాగంగా విశాఖ పట్నంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం జివిఎంసి గాంధీవిగ్రహం వద్ద నుండి ఆశీలమెట్ట, లలితా జ్యూయలర్స్, ఆర్టీసీ కాంప్లెక్స్, చేపలబజార్, గుడివాడ విగ్రహం మీదుగా శాంతి సంఘీభావ ప్రదర్శన జరిగింది ఈ కార్యక్రమంలో నర్సింగరావు పాల్గొని మాట్లాడుతూ పాలిస్తానా భూభాగాన్ని ఆక్రమించుకునే విధంగా ఇజ్రాయిల్ యుద్ధం ప్రారం భించిందని దీనికి ముందు రష్యా ఉక్రెయిన్ యుద్ధం కొనసాగు తోందన్నారు ఇజ్రాయిల్ గాజాపై ఇప్పటికే బాంబులు వర్షం కురిపించి అక్కడ సుమారు 39000 మంది ప్రజల ప్రాణాలు తీసిందన్నారు చిన్న పిల్లలపైన, హాస్పిటల్స్, స్కూల్స్‌ను సైతం వదలకుండా బాంబులు వేయడాన్ని తప్పు పట్టారు ఈ యుద్ధాలు వలన మనుషుల ప్రాణాలు కోల్పో వడమే కాకుండా ఆస్తినష్టం జరుగు తోందన్నారు. ఈ యుద్ధాలు వలన ప్రపంచ వ్యాప్తంగా ధరలు పెరిగి ప్రజలపై భారాలు పడుతున్నాయని గుర్తుచేసారు. ప్రపంచ శాంతిని నెలకొల్పాలని అనేక దేశాలు కోరు తున్నా అమెరికా తన ఆయుధాలను అమ్ముకోవడం కోసం తన సామ్రాజ్య వాద పెత్తనం చూపిం చడంకోసం ఈ యుద్ధాలను చేయిస్తుంది యుద్ధాలకు మూల కారణం అమెరికాయే తన యుద్ధ సామగ్రిని అమ్ము కోవడం కోసమే యుద్ధాలు సృష్టిస్తుం దన్నారు. అమెరికా కనుసన్నల్లోనే భారత దేశం కూడా నడుచుకోవడం దుర దృష్ట కరమన్నారు. నేడు మోడీ ఉక్రెయిన్ వెళ్ళడానికి కారణం అమెరికా ప్రోత్సహంతోనేనని ఎద్దేవా చేశారు భారతదేశం తన ఇరుగుపొరుగు ఏ దేశంతోని కూడా స్నేహంగా లేదని అమెరికా కనుసన్నల్లోనే నడుచుకుంటోందని విమర్శించారు ప్రపంచ దేశాలన్నీ యుద్ధాలను వ్యతిరేకిస్తున్నా అమెరికా పెడచెవిన పెట్టడాన్ని దుయ్యబట్టారు ప్రపంచ శాంతి వర్ధిల్లితేనే ప్రజాస్వామ్యం,కార్మిక వర్గం వర్ధిల్లుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి కుమార్ జిల్లా నాయకులు పి.మణి, బి.జగన్, కె.ఎం.కుమార్ మంగళం, ఎం.సుబ్బారావు, జి.అప్పలరాజు, ఎ.సీతాలక్ష్మి, వెంకటలక్ష్మి, కె.కుమారి చంద్రమౌళి, టి.నూకరాజు, పి.వెంకటరావు నాయుడు, ఈశ్వరరావు, ప్రకాశరావు, యు.ఎస్.ఎన్.రాజు, పోలేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యుత్తు పునరుద్ధరణ త్వరితగతిన పూర్తి చేస్తున్నాం : సీయం.డీ పృథ్వీతేజ్ ఇమ్మడి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : వర్షాల ప్రభావంతో దెబ్బ తిన్న విద్యుత్తు సరఫరా వ్యవస్థను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరిస్తున్నా మని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి పేర్కొన్నారు. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఇంధనశాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్, ఇంధనశాఖ కార్యదర్శి కె విజయానంద్ ఆదేశాలమేరకు ఎప్పటికప్పుడు అధికారులతో టెలికాన్ఫరెన్స్ లు నిర్వహిస్తూ త్వరితగతిన పునరుద్ధరించేందుకు అవసరమైన చర్యలు తీసుకొంటున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులకు, సెల్ టవర్లకు, అత్యవసర సర్వీసులు అందించే ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలిచ్చామన్నారు. ఈ చర్యల్లో భాగంగా అన్ని సెక్షన్ కార్యాలయాలకు జనరేటర్లు, పోల్ డ్రిల్లింగ్ యంత్రాలు, పవర్ సా లు, స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, అవసరమైన సామగ్రి, సిబ్బందిని అందుబాటులో ఉంచడం ద్వారా పునరుద్ధరణ చర్యలను త్వరితగతిన చేపట్టగలిగామన్నారు. వర్షాల కారణంగా ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని 5 సర్కిళ్లలోని 9 మండలాలు, 60 గ్రామాల్లో 3,299 సర్వీసు కనెక్షన్లకు, 56 వ్యవసాయ సర్వీసు కనెక్షన్లకు విద్యుత్తు అంతరాయం ఏర్పడగా యుద్ధప్రాతిపదికన సరిచేయటం జరిగిందన్నారు. వినియోగదారుల నుంచి టోల్ ఫ్రీ నెంబరు 1912కు, కంట్రోల్ రూమ్ నెంబర్లకు వచ్చిన 2583 ఫిర్యాదులను కాల్ సెంటర్ సిబ్బంది ఎప్పటికప్పుడు నమోదు చేసుకుని వాటిని క్షేత్రస్థాయి సిబ్బందికి త్వరితగతిన తెలియజేయటం ద్వారా కేవలం ఒక్క రోజులోనే 2175 ఫిర్యాదులను పరిష్కారించగలిగామన్నారు. డైరెక్టర్ ఆపరేషన్స్ వి విజయలలిత నేతృత్వంలో సిజిఎం ప్రాజెక్ట్స్ టివిఎస్ఎన్ మూర్తి ని విజయనగరం సర్కిల్ కు, జనరల్ మేనేజర్లు జి ప్రసాద్, ఎల్ దైవప్రసాద్ లను శ్రీకాకుళం సర్కిల్ కు నోడల్ ఆఫీసర్లగా నియమించామని తెలిపారు. సంస్థ పరిధిలోని 5 సర్కిళ్లలో నష్టం వాటిల్లగా 365 మంది తో 32 ప్రత్యేక బృందాలు గా నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. సంస్థ పరిధిలోని 5 సర్కిళ్లలో ఇప్పటివరకు గుర్తించిన సమాచారం మేరకు 9 మండలాలకు 9, 60 గ్రామాలకు 60, 3,299 సర్వీసు కనెక్షన్లకు 3,251, 33కెవి ఫీడర్లు 14 కి 14(శ్రీకాకుళంలో 1, విజయనగరంలో 3, విశాఖపట్నంలో 1, రాజమండ్రిలో 3, ఏలూరులో 6), 11కెవి ఫీడర్లు 100 కి 100, 11కెవి స్తంభాలు 67 కి 58, ఎల్ టి స్తంభాలు 78 కి 70, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లు 26 కి 20, వ్యవసాయ కనెక్షన్లు 56కి 42 సర్వీసులను పునరుద్ధరించినట్లు వెల్లడించారు. వర్షాల ప్రభావంతో తెగిపడిన విద్యుత్ వైర్లు, పడిపోయిన విద్యుత్ స్తంభాలు, పాడైపోయిన ట్రాన్స్ఫార్మర్ల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. విద్యుత్తు అంతరాయాలకు సంబంధించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నెం. 1912కు, కంట్రోలు రూమ్ ఫోన్ నెంబర్లు - కార్పోరేట్ ఆఫీసు 9440816373, శ్రీకాకుళం 9490612633, పలాస 7382585630, టెక్కలి 7095875259, విజయనగరం 9490610102, విశాఖపట్నం 7382299975, రాజమండ్రి 7382299960, ఏలూరు 9440902926 మరియు సంభందిత సెక్షన్ కార్యాలయాలకు తెలియచేసి పరిష్కారం పొందవచ్చని సీఎండీ పృథ్వీతేజ్ వినియోగదారులకు విజ్ఞప్తి చేసారు.

చోడవరంలో అక్రమంగా కూల్చిన నిరుపేదలు ఇంటిని తక్షణమే పునర్మించాలి

విశాలాంధ్ర - చోడవరం : చోడవరం పట్టణం నడిబొడ్డున గత 80 ఏళ్ల నుంచి నివాసం ఉంటూ, సర్వ హక్కులు, వాటి పత్రాలు ఉన్న అన్నపురెడ్డి వరలక్ష్మి (నాగలక్ష్మి) ఇంటిని ఆగస్టు 27 తెల్లవారు జామున బుల్డోజర్లతో అన్యాయంగా కూల్చివేయడాన్ని సి.పి.ఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కూల్చివేతకు గురైన వారి ఇంటి వద్దకు ఆదివారం సిపిఎం నాయకులు ఆర్. శంకర్రావు, వి.వి. శ్రీనివాసరావు, ఎస్వి నాయుడు తదితరులు వెళ్లి వారిని పరామర్శించి జరిగిన అన్యాయంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారి పోరాటానికి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ తరహాలో చోడవరంలో తెలుగుదేశం పార్టీ బుల్డోజర్ రాజకీయాలకు తెర లేపిందన్నారు. చోడవరంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం బుల్డోజర్లతో పేదల ఇల్లును కూల్చివేతకు పాల్పడం విడ్డూరంగా ఉందన్నారు. పంచాయతీ అధికారులు ఒక ప్రైవేటు, రియల్ ఎస్టేట్ వ్యాపారి కి అనుకూలంగా వ్యవహరించి 80 ఏళ్లుగా నివాసం ఉంటున్న అనపరెడ్డి వరలక్ష్మి ఇంటిని అధికార మదంతో కూల్చివేతకు పాల్పడ్డారన్నారు. ఇదే ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కొంతమంది బడాబాబులు రోడ్లను, చెరువులను, ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని భారీ నిర్మాణాలు చేసిన ఏమీ చేయలేని అధికారులు నేడు ఒక పేద కుటుంబంపై ఈ విధంగా తమ ప్రతాపాన్ని చూపడం దుర్మార్గం అన్నారు. స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వం దీనికి బాధ్యత వహించి కూల్చివేతకు పాల్పడిన ఇంటిని వెంటనే తక్షణమే పునర్మించాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే బాధితులకు అండగా సిపిఎం పార్టీ నిలబడుతుందన్నారు. జిల్లా అధికార యంత్రాంగాన్ని, స్థానిక శాసనసభ్యుల్ని ఇంటిని వెంటనే నిర్మించి ఇవ్వాలని వారు కోరారు. కూల్చివేతకు భాధ్యులైన టి.డి.పి. మాజీ ఉప సర్పంచ్ సాగర్, ఈ.ఓ.లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

రక్తదానానికి యువత ముందుకు రావాలి : ఎమ్మెల్యే వంశీకృష్ణ

విశాలాంధ్ర - విశాఖ సిటీ : రక్తదానం చేయడానికి యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని దక్షిణ ఎమ్మెల్యే, జనసేన పార్టీ నేత వంశీకృష్ణ శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆ పార్టీ నగర కార్యాలయంలో నిర్వహించిన రక్త దాన శిబిరంలో పార్టీ శ్రేణులు, యువ తను ఉద్దేశించి మాట్లాడారు. ఇచ్చిన పిలుపుమేరకు రక్తదాన శిబిరానికి స్పందించి పార్టీ శ్రేణులు, తన అభిమానులు విశేషంగా తరలి రావడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. రీతిలో శిబిరంలో రక్త సేకరణ జరిగిందన్నారు. ఆపద సమయంలో ఉన్నవారికి రక్తదానం చేసి రక్తాన్ని అందించడం గొప్ప విషయం అన్నారు. రక్తదానం పై అపోహలు వీడాలని, రక్తదానం చేసిన వ్యక్తి చురుకుగా, ఆనందంగా ఉంటారని పేర్కొన్నారు. పోటెత్తిన జనసైనికులు, అభిమానులు, వీరమహిళలు: రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. రక్త దానం చేయడానికి పార్టీ శ్రేణులు ముఖ్యంగా వీర మహిళలు, వంశి అభిమానులు విశేషంగా తరలివచ్చారు. లైఫ్ షేర్, ఎన్టీఆర్, రెడ్ క్రాస్, కేజీహెచ్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో 100 యూనిట్లు పైగా రక్త సేకరణ చేశారు.

దోహా ప్రపంచ తెలుగు సదస్సుకు సన్ మూర్తికి ఆహ్వానం

విశాలాంధ్ర - విశాఖపట్నం : నగరానికి చెందిన ప్రముఖ సామాజిక విశ్లేషకులు, రచయిత, వక్త సన్ మూర్తికి నవంబర్ 22, 23 తేదీలలో ఖతార్ రాజధాని దోహాలో జరగబోవు 9వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సుకు ఆహ్వానం అందింది. ఆంధ్ర కళావేదిక (దోహా) అమెరికా తెలుగు సాహిత్య వేదిక, వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా సంయుక్త నిర్వహణలో జరిగే తెలుగు సదస్సుకు అధ్యక్షులు వెంకప్ప భాగవతుల ఆహ్వాన పత్రాన్ని పంపించారు. సాహిత్య రంగంలో అనేక రచనలు చేయడంతో పాటు వివిధ డాక్యుమెంటరీ చిత్రాలను నిర్మించిన సన్ మూర్తికి సదస్సులో పాల్గొనే అవకాశం రావడం పట్ల విశాఖ రచయితలు, కళాకారులు అభినందనలు తెలిపారు. దోహాలో ఎంఐఈ ఎస్పిపి యూనివర్సిటీ ఆడిటోరియం, ద కమర్షియల్ ఎవెన్యూ లో ఈ సదస్సు జరగనుంది. గతంలో ఢిల్లీ తెలుగు అకాడమీ అవార్డుతో పాటు రాష్ట్ర ప్రభుత్వ యువజన అవార్డు, నెహ్రూ యువ కేంద్ర అవార్డు, అంతర్జాతీయ స్థాయిలో బ్యాంకాక్ లో ఉత్తమ లీడర్షిప్ అవార్డు, ఢిల్లీ కి చెందిన వివిధ సంస్థలచే జాతీయ, అంతర్జాతీయ అవార్డులు పొందిన సన్ మూర్తి ప్రతిభను గుర్తిస్తూ అనేక సంస్థలు ఇప్పటికే ఆయనను అతిథిగా, వక్తగా ఆహ్వానించడం జరుగుతుంది. సామాజిక రాజకీయ విశ్లేషకుడిగా ప్రముఖ పాత్ర పోషిస్తున్న సన్ మూర్తి కి ఆహ్వానం లభించడం పట్ల వివిధ పౌర సంస్థల ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

ప్రజలకు సేవ చేసే మనిషి చంద్రబాబు

ఐ టిడిపి జిల్లా అధ్యక్షుడు భీమరశెట్టి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - యస్.రాయవరం : నిత్యం ప్రజల కోసం పనిచేసే ముఖ్యమంత్రి దేశంలో నారా చంద్రబాబునాయుడు ప్రథమంగా నిలుస్తారని అనకాపల్లి జిల్లా ఐటీడీపీ అధ్యక్షుడు భీమరశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఐటిడిపి ఆధ్వర్యంలో సీఎంగా తొలిసారి చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేసి 29 సంవత్సరాలు పూర్తి పూర్తయిన సందర్భంగా సంబరాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయంగా నాలుగు దశాబ్దాల పాటు ఎన్నో మైలురాళ్లను అధిగమించి రాజకీయ ప్రస్థానం కొనసాగిస్తున్నారని అన్నారు. 74 సంవత్సరాలు వయసులో కూడా నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించడం ఈ రాష్ట్రానికి ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. అనంతరము కేక్ కట్ చేసి పంచారు ఈ కార్యక్రమంలో ఐటిడిపి సభ్యులు పాల్గొన్నారు.

బదిరిలకు కుర్చీలు పంపిణీ

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ గండి బాబ్జీ జన్మ దినోత్సవం సంధర్భంగా ఎస్.ఆర్. పురం గ్రామంలో ఉన్న ప్రియదర్శిని మూగ చెవిటి ఆశ్రమ పాఠశాల యందు జన్మదిన వేడుకను గండి బాబ్జి గారి వంశీ దీపక్ పరవాడ మండలం వాడ చీపురుపల్లి గండి బాబ్జి యువ సమూహం ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు జరిగినవి ప్రియదర్శిని మూగ చెవిటి ఆశ్రమ పాఠశాల యందు యువసమూహం తరుపున 50 కుర్చీలు పంపిణీ జరిగింది. ముఖ్య అతిథులు గండి వంశీ దీపక్ , పైల జగన్నాధం మాజీ జెడ్పీటీసీ పరవాడ, కన్నూరి వెంకటరమణ అనకాపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, చింతకాయల ముత్యాలు సర్పంచ్ ముత్యాల పాలెం, తిక్కవరపాలెం, లాలం ఈశ్వరరావు, మాజీ ఏం.పి.టీసీ పరవాడ చీపురుపల్లి ప్రియదర్శిని యాజమాన్యం వారు బాబ్జి గారికి ప్రత్యేక శుభాకాంక్షలు, ధన్యవాదాలు తెలియజేశారు.

నేడు పెందుర్తి తహాశీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ ధర్నా

విశాలాంధ్ర - పెందుర్తి : పెందుర్తి మండల పరిధిలో చోటు చేసుకుంటున్న భూకబ్జాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సోమవారం ఉదయం పెందుర్తి తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు వై.రాంబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మరుపిల్ల పైడిరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసరావు సహా పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ముఖ్యంగా కార్పొరేటర్ల అడ్డగోలు భూ కబ్జాలపై రెవెన్యూ అధికారులు సరిగా స్పందించకపోవడాన్ని నిరసిస్తూ ఈ ధర్నా కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు. ప్రజలు ప్రజా సంఘాలు ఈ కార్యక్రమంలో పాల్గొని మద్దతు తెలపాలని కోరారు.

నేడు ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలకు సెలవు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : జిల్లాలో వర్షాలు కురుస్తున్న దృష్ట్యా జిల్లాలో గల అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు రెండో తేదీ సోమవారం సెలవుదినంగా ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో వర్షాలు బాగా కురుస్తున్న దృష్ట్యా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు సెలవు దినంగా పాటించాలని, ఎవరైనా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఉత్తర్వులు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

ఘనంగా బొలిశెట్టి గోవిందు పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - యస్.రాయవరం : మండల వైసిపి అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆదివారం అడ్డరోడ్డు తిమ్మాపురం గ్రామంలో పాయకరావుపేట నియోజకవర్గం వైసిపి ఇంచార్జ్ క్యాంప్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి పంచడం జరిగింది. ఇన్ చార్జ్ కంబాల జోగులు చేతుల మీదుగా కట్ చేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కాకర దేవి వైసిపి జిల్లా కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు వైస్. ఎంపీపీ చోడిపల్లి అప్పన్న, వైసిపి సీనియర్ నాయకులు మధువర్మ, సర్పంచులు ఎంపీటీసీలు, వైసిపి నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జనసేన అధినేత జన్మదిన వేడుకలకు మండల నాయకులు హాజరు కావాలి

పార్టీ ప్రెసిడెంట్ తమ్మిన అప్పలరాజు

విశాలాంధ్ర - ఆనందపురం : జనసేన అధినేత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం పురస్కరించుకొని సోమవారం వేడుకలు నిర్వహించబడతాయని ఆనందపురం జనసేన మండల పార్టీ ప్రెసిడెంట్ తమ్మిన .అప్పలరాజు తెలిపారు. ముందుగా ఉదయం 11 గంటల 30 నిమిషాలకు వేములవలస జనసేన రూరల్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి అనంతరం మండల పరిషత్ రెవెన్యూ కార్యాలయం లో మొక్కలు నాటే కార్యక్రమం అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం చేయబడుతుందని ముఖ్యఅతిథిగా భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్ సందీప్ పంచకర్ల హాజరవుతున్నారు కావున మండల నాయకులు అందరూ హాజరుకావాలని తెలిపారు.

నీట మునిగిన పంట పొలాలు

విశాలాంధ్ర - యస్. రాయవరం : గత మూడు రోజులుగా బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో వర్షాలు పడడం జరుగుతుంది. దీంతో మండలంలోని ఎస్. రాయవరం, తిమ్మాపురం, సర్వసిద్ధి, సైతారుపేట తదితర గ్రామాల్లో వరహానది కాలువలు ప్రవహించడంతోపాటు వర్షం ఎడతెరిపి లేకుండా కురవడంతో పంట పొలాలు నీట మునిగాయి. ఇటీవల 15 రోజుల గా ఉడుపులు పూర్తిస్థాయిలో ప్రారంభం భారీ వర్షాలు కురవడంతో పొలాల్లోని నిలుచుకోవడం జరుగుతుంది. అదేవిధంగా వరాహ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఇరిగేషన్ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారానికి నేటితో మూడు దశాబ్దాలు పూర్తి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : ప్రజలకి మూడు దశాబ్దాలుగా ఎన్నో సేవలు చేసిన నారా చంద్రబాబు సేవలు ప్రజలు ఎప్పటికి మరిచిపోలేరని ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధి ఆయనతో సాధ్యం అయింది అని ముఖ్య మంత్రి గా, ప్రతి పక్ష నేతగా ప్రజా సేవలో నేటివరకు ఉన్నారని ఈ సందర్భంగా నేడు జీవీఎంసీ 87 వార్డు కార్పొరేటర్, రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం అన్నారు. ఈ సందర్భంగా వార్డు కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం కష్టపడిన వారికి సరైన గుర్తింపు లభిస్తుంది అని అన్నారు. ఆదివారం వార్డు కార్యాలయం వద్ద మన టీడీపీ యాప్ ద్వారా పార్టీ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకొని వెళ్లిన వారికి నారా లోకేష్ అభిమానిస్తూ ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వార్డు కార్యాలయం వద్ద స్థానిక కార్పొరేటర్ వారిని సన్మానించారు. ముందు గా దుస్సాలువ తో సన్మానించి పుష్పగుచ్చాము అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ కి కార్యకర్తలే బలం అని కార్యకర్తలు కృషి కృషి కి పార్టీ గుర్తిస్తుంది అని అన్నారు.సన్మాన గ్రహీతలు వార్డు అధ్యక్షులు బెల్లం కొండ రాజన్ రాజు, మాటూరి రాము, చొప్ప నూకరాజు ని సన్మానించి పార్టీ కార్యక్రమాలు విస్తృతం గా ప్రచారం చేయాలని అన్నారు. వారిని సన్మానించి అభినంధించారు.ఈ కార్యక్రమం లో సెక్రెటరీ సత్తిబాబు, జిల్లా నాయకులు డివి అప్పారావు,కళ్లేపల్లి శ్రీనివాస్ వర్మ,సీనియర్ నాయకులు సూరిశెట్టి పెంటారావు, మల్లా రాము, జాన్ రమేష్, దాలయ్య, భాగ్యలక్ష్మి, పాల్,వద్రే అప్పారావు, వెంకటరావు,బొండా అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



పెదగంట్యాడ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, మాన్యశ్రీ శ్రీ నారా చంద్రబాబు నాయుడు మొదటి సారి ముఖ్యమంత్రి పీఠం అధిరోహించి 29 సంవత్సరాలు పూర్తి చేసుకుని 30 వ సంవత్స రములోకి అడుగు పెడుతున్న సందర్భాన్ని సంబర ముగా జరుపుకోవడానికి కార్యకర్తలు సిద్ధం అయ్యారు. భారీ వర్షాల కారణంగా ఇబ్బంది పడుతున్న ప్రాంతాలలో ప్రజలకు సహాయముగా ఉండమని కోరడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు అన్ని ఆయా కార్యక్రమాలలో పాల్గొనాలి అని ఈ రోజు 75వ వార్డు తెలుగుదేశం శ్రేణులు 75వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న 75వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి అన్నారు. కార్యకర్తల కోరిక మేరకు అక్కడ ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టిన ఈ కార్యక్రమములో విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి, 75వ వార్డు అధ్యక్ష కార్యదర్శులు నమ్మి అప్పారావు, దొమ్మేటి పెరుమాళ్, సీనియర్ నాయకులు ములకలపల్లి పెంటయ్య, గోక్యాడ ముత్యాలు, అండిబోయిన రాము నాయుడు, సోము నాయుడు మొల్లి అప్పారావు,మొల్లి రమణ మొల్లి అప్పల నాయుడు,ముద్దుర్తీ శ్రీరామ మూర్తి, నీలాపు సోమ రెడ్డి, గోందేసి పెంటయ్య రెడ్డి, పులి శ్రీరామ రెడ్డి, బస అప్పల రెడ్డి, పులి అప్పల రెడ్డి,నామాల శ్రీకాంత్ నామాల జగన్, పైడి రాజు,కాకినాడ అప్పల రాజు,సుదమల్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహానేత వర్ధంతికి మండల నాయకులు హాజరు కావాలి

వైయస్సార్సీపి మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం

విశాలాంధ్ర - ఆనందపురం : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి పురస్కరించుకొని సోమవారం ఉదయం 9 గంటలకు ఆనందపురం మండలం వేములవలస జంక్షన్లో రాజశేఖర్ విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమం నిర్వహించబడుతుందని కావున తప్పనిసరిగా మండలలో గల నాయకులు, ఎంపీటీసీలు కార్పొరేషన్ డైరెక్టర్లు వైఎస్ఆర్సిపి అభిమానులు నాయకులు హాజరుకావాలని మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు బంక సత్యం తెలిపారు.

గండి బాబ్జీ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలి

విశాలాంధ్ర - పెందుర్తి : తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం బాధ్యుడు, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని విశాఖ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుంటూరు వెంకట నరసింహారావు ఆకాంక్షించారు. గండిబాబ్జీ జన్మదినం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించి పూల బొకే అందించిన గుంటూరు తన చిన్ననాటి మిత్రుడు స్నేహశీలి ప్రజల మనిషి మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు పేర్కొన్నారు. బాబ్జి హయాంలో పెందుర్తి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కాగా గండి బాబ్జి బర్తడే వేడుకలు సందర్భంగా గుంటూరు నరసింహారావు పలుచోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి తన అభిమానాన్ని చాటుకున్నారు.

ప్రమాణ స్వీకారానికి 30 ఏళ్లు

విశాలాంధ్ర - మునగపాక : 1995 సెప్టెంబర్ ఒకటవ తేదీ తెలుగు జాతికి, ప్రగతి వెలుగునిచ్చి, మొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు, 30 సంవత్సరాలు అలుపెరగని ప్రయాణం, పోరాటం నిరంతర శ్రామికుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలియజేస్తే ఎల్లమంచిలి నియోజకవర్గం మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసుకుని గడిచిన 30 ఏళ్లలో చంద్రబాబు చేసిన పనులు గుర్తు చేసుకున్నారు . ఈ యొక్క కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉ ళ్లింగల గోవిందు. మండల పార్టీ ఉపాధ్యక్షులు. అడార్ జనార్ధన్. బ్రదర్స్. దొడ్డి రమేష్ సబ్బి శ్రీనివాసరావు పొలమరశెట్టి మురళి. సూరి శెట్టి శివాజీ. మె ళ్లేటి నారాయణరావు పెంటకోట గణేష్. ఎల్లప్ప నాగేశ్వరరావు కొయ్య రమణ కాండ్రేగుల నాగేంద్ర. ఎర్ర రాము. పథకం శెట్టి రాజనాయుడు పొలమరశెట్టి నాగు మళ్ల అప్పలనాయుడు మొల్లేటి ఆదినారాయణ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశ్రావం ప్రాంత యాదవ సంఘం నాయకులు ఐక్య సమావేశం

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి 59 వ వార్డు జింక్ ఆంజనేయస్వామి ఆలయం ఎదురుగా గల శ్రీకృష్ణ యాదవ కళ్యాణ మండపం వద్ద ఆదివారం పారిశ్రామిక ప్రాంత,ఏడువార్డుల నుండి యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు. అనంతరం త్వరలో ఏర్పాటు చేయనున్న శ్రీకృష్ణ కళ్యాణ మండపం కార్యనిర్వాహన కమిటీ నియమకంపై చర్చ జరిగింది. రెండు వారాలు అనంతరం కమిటీ ఏర్పాటుకు సంఘ ప్రజలంతా అంగీకరించాలని కమిటీ సభ్యులు పేర్కొన్నట్లు తెలిపారు.

నూతన సీఐగా నమ్మి గణేష్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - అచ్యుతాపురం : నూతన సీఐగా నమ్మి గణేష్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు . అచ్యుతాపురం పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు స్వీకరించిన ఆయనకు స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, ప్రజలు సహకరించాలని కోరారు.

ప్రతిభా ప్రహ్లాద్‌కు వైశాఖీ జీవనసాఫల్య పురస్కారం

విశాలాంధ్ర- విశాఖపట్నం : అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన భరతనాట్య నాట్యనిపుణులు ప్రతిభా ప్రహ్లాద్ ప్రతిష్ఠాత్మక వైశాఖీ జీవనసాఫల్య పురస్కారం–2024 కు ఎంపికయ్యారు. జాతీయ, అంతర్జాతీయ నృత్యోత్సవాల నిర్వహణలో ప్రసిద్ధిపొందిన నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమీ (ఎన్ఎండీఏ) ఆధ్వర్యాన కళాభారతి ఆడిటోరియంలో ఈ నెల 27,28,29 తేదీలలో జరుగనున్న16వ అఖిలభారత శాస్త్రీయ నృత్యోత్సం 'వైశాఖీ నృత్యోత్సవ్ సన్నాహాలు మొదల య్యాయి. దేశ విదేశాలకు చెందిన శాస్త్రీయ నృత్య కళాకారులతో మూడు రోజుల పాటు రోజూ సాయంత్రం కోలాహలంగా నిర్వహించే ఈ ఉత్సవాల సందర్భంగా శిఖరాయమానమైన నాట్య నిపుణులకిచ్చే గౌరవం వైశాఖీ జీవన సాఫల్య పురస్కారం. ఈ ఏటి ఉత్సవాల తొలిరోజైన 27వ తేదీ సుప్రసిద్ధ భరతనాట్య, కూచిపూడి నాట్యకారిణి, రచయిత్రి, బహుముఖ ప్రతిభాశాలి పద్మశ్రీ అవార్డి ప్రతిభా ప్రహ్లాద్‌ను జీవన సాఫల్య పురస్కారానికి తమ నిపుణుల కమిటీ ఎంపికచేసినట్టు ఎన్ఎండీఏ వ్యవస్థాపక వస్థాపక అధ్యక్షులు, వైశాఖీ నృత్యోత్సవాల సంచాలకులు బత్తిన రంగ విక్రమ్ కుమార్ (గౌడ్) వెల్లడించారు. ప్రతిభ ప్రహ్లాద్ నృత్య ప్రదర్శకురాలు, నృత్య దర్శకురాలు, (కొరియోగ్రాఫర్), విద్యావేత్త, రచయిత్రి, కళల నిర్వాహకురాలు. పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రతిభా ప్రహ్లాద్ తన నాలుగు దశాబ్దాల నాట్య ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్లు దాటి వచ్చారు. భరతనాట్యం, కూచిపూడి ఈ రెంటిలోనూ విశేష నైపుణ్యం కలిగి నాట్యకారిణిగా ఆమె ప్రదర్శనా శైలి అనితర సాధ్యమనే చెప్పాలి. తొలినాళ్లల్లో బెంగళూరులో తమ ఇంటికి సమీపంలో నాట్యాభినయం నేర్చుకున్న ప్రతిభను ఆమె తల్లిదండ్రులు చక్కగా ప్రోత్సహించారు. చదువుకు ఆటకం కలుగకుండా తల్లిదండ్రుల ప్రోత్సాహంవల్ల ఆమె చేసిన కఠోర పరిశ్రమ ఎందరికో స్ఫూర్తినిస్తుంది. సోమవారం నుండి శుక్రవారం వరకూ బడికి వెళ్లి శుక్రవారం సాయంత్రం మద్రాసు రైలెక్కి శని, ఆదివారాలు గురుకుల పద్ధతిలో యు.ఎస్. కృష్ణారావు దంపతుల శిష్యరికం, ఆనక కళానిధి నారాయణన్, వీఎస్ ముత్తుస్వామి పిళ్లై లవద్ద నాట్యం నేర్చుకున్నారు. తన భరతనాట్య నైపుణ్యానికి మెరుగులు దిద్దడం కోసం ప్రఖ్యాత కూచిపూడి నాట్య నిపుణులు డాక్టర్ వెంపటి చిన సత్యం వద్ద కూచిపూడి నాట్యం కూడా అభ్యసించారు. ఆమె ప్రతిభకు తార్కాణాలు ఒకటా రెండా ప్రసిద్ధ డాన్స్ రిపర్టరీకి ఆర్టిస్టిక్ డైరెక్టర్, స్టార్ కొరియోగ్రాఫర్. ప్రతిభా ప్రహ్లాద్ బహుముఖ ప్రతిభావంతులైన కళాకారిణి, రచయిత్రి, కళల సంభాషణకర్త. ప్రఖ్యాత భారతీయ శాస్త్రీయ ప్రతిభ దేశంలోనే అత్యంత ప్రసిద్ధ నృత్యకారులలో ఒకరు. స్వదేశంలో 3000 పై చిలుకు భరతనాట్య ప్రదర్శనలు, దాదాపు 85 దేశాల్లో భారతీయ నృత్య ప్రదర్శనలు చేసిన అరుదైన ఘనత ఆమె సొత్తు. నాలుగో ఏటనే కాలికి గజ్జెకట్టి పాదముద్రలు, నాట్యాభినాయాలు ఒంటబట్టించుకున్న ప్రతిభ తన 20వ ఏటే నాట్యాన్ని తన జీవన వాహికగా నిర్ధారించు కున్నారు. అనునిత్యం నృత్యనైపుణ్యాలకు మెరుగులు దిద్దే వృత్తిని మించి, భారతీయ ప్రదర్శన కళలను సంరక్షించడం ప్రోత్సహించడం ఆమె ప్రవృత్తి. ఫోరమ్ ఫర్ ఆర్ట్ బియాండ్ బోర్డర్స్ పేరుతో ప్రసిద్ధి పొందిన ఫౌండేషన్ వ్యవస్థాపక మేనేజింగ్ ట్రస్టీ ఆమె. కళలకు ప్రతిభా ప్రహ్లాద్ చేసిన కృషి నిరుపమానం. ఢిల్లీ ఇంటర్నేషనల్ ఆర్ట్స్ ఫెస్టివల్‌ను స్థాపించిన ఘనత ఆమెకే దక్కుతుంది. భారతదేశ సాంస్కృతిక పాదముద్రను ప్రపంచవ్యాప్తంగా విస్తరించడం కోసం తన జీవన సర్వస్వాన్ని అంకితం చేసిన ప్రతిభ అంతర్జాతీయ సంస్కృతిక ఫోరమ్‌లకు తరచుగా ఆహ్వానితురాలు. ప్రతిభా ప్రహ్లాద్ తన కళారంగానికి చేసిన కృషికి పద్మశ్రీ అవార్డును అందుకున్నారు. కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ అవార్డును కూడా అందుకుంది. భారతీయ తంతి తపాలా శాఖ ఆమెపై గౌరవ సూచకంగా రూ. 5 ముఖ విలువ కలిగిన పోస్టల్ పై స్టాంపువిడుదల చేసింది.